పెండ్లి పనులకు పిలిపిస్తే..ఇల్లు గుల్ల చేశారు

- వ్యాపారి ఇంట్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు
- పాత నేరస్తుడితో సహా ముగ్గురి అరెస్ట్
- రూ.5కోట్ల విలువైన సొత్తు స్వాధీనం
- ప్రధాన నిందితుడిపై గతంలో హత్య కేసు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సీపీ సీవీ.ఆనంద్, పోలీస్ అధికారులు

నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, నగలు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 13: కుమార్తె పెళ్లి సందర్భంగా పనుల్లో సాయం చేస్తాడనే ఉద్దేశంతో పిలిపించిన యజమాని ఇంట్లో భారీ చోరీకి పాల్పడిన కరుడుగట్టిన నేరస్తుడితో పాటు మరో ఇద్దరు వ్యక్తులను నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండ్రోజుల కిందట ప్రముఖ ఆయిల్ వ్యాపారి రోహిత్ కేడియా నివాసంలో కోట్లాది రూపాయల విలువైన ఆభరణాలు, నగదు చోరీ కేసును పోలీసులు 24 గంట్లోనే ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. హిమాయత్‌నగర్‌లో నివాసం ఉంటున్న కేడియా గ్రూప్ సంస్థ అధినేత రోహిత్ కేడియా కుమార్తె పెళ్లి కోసం 5 రోజుల కిందట కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో సహా దుబాయి వెళ్లారు. కాగా, ఈనెల 11న ఉదయం రోహిత్ కేడియా సంస్థలో పని చేస్తున్న అభయ్ కేడియా అనే వ్యక్తి యజమాని ఇంటికి వెళ్లగా, తాళాలు పగులగొట్టి కన్పించాయి. దీంతో లోనికి వెళ్లి చూడగా.. అల్మారాలో ఉండాల్సిన పెద్ద మొత్తంలో ఆభరణాలు,వజ్రాలు, నగదు, విదేశీ కరెన్సీ కనిపించలేదు. దీంతో ఈ విషయంపై నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.2కోట్లకు పైగా విలువజేసే సొత్తు మాయమైందని, యజమాని కుటుంబసభ్యులు వచ్చి చూస్తే పోయిన సొత్తు ఎంత అనేది తేలుతుందని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో రంగంలోకి దిగిన నారాయణగూడ పోలీసులతో పాటు ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. సీసీ ఫుటేజీలతో పాటు ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు చోరీకి పాల్పడినవారిని బీహార్ రాష్ట్రం మధుబన్ జిల్లా బిరౌల్ గ్రామానికి చెందిన మోల్హూ ముఖియా అలియాస్ మనోజ్ ముఖియా(35) అనే పాత నేరస్తుడితో పాటు అదే ఇంట్లో పనిచేస్తున్న కుక్ సుశీల్ ముఖియా(29), కోల్‌కతాకు చెందిన పని మనిషి బసంతి అర్హి (40) అని తేలింది.

రైళ్లో నిందితుల అరెస్టు

ఈనెల 11న వ్యాపారి కేడియా ఇంట్లో చోరీ విషయంపై సమాచారం అందుకున్న నారాయణగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఘటనా స్థలం చుట్టూ సీసీ ఫుటేజీని పరిశీలించగా.. ఒక మహిళతో సహా ముగ్గురు వ్యక్తులు చోరీ సొత్తుతో వెళ్తున్నట్లు తేలింది. సీసీ ఫుటేజీని వ్యాపారి కేడియా కుటుంబసభ్యులకు పంపించగా.. వారిలో మనోజ్ ముఖియా రెండేళ్లకిందట తమ ఇంట్లో పనిచేశాడని, పదిహేను రోజుల కిందట పెళ్లి పనుల కోసం తిరిగి పిలిపించామని చెప్పారు. మిగిలిన ఇద్దరు కూడా తమ ఇంట్లోనే పనిచేస్తున్నారని నిర్ధారించారు. దీంతో వారిని పట్టుకునేందుకు భోపాల్, నాగపూర్, పాట్నాలకు పోలీసులు విమానంలో వెళ్లి నిఘా పెట్టారు. దీంతో పాటు అన్ని రైల్వే స్టేషన్లకు సమాచారం ఇచ్చి నిందితులు సొంతూరికి వెళ్లడం కానీ, ఇతర నగరానికి వెళ్లి కొన్ని నెలల పాటు అక్కడే ఉండి పోలీసులకు దొరక్కుండా సొత్తును మాయం చేయడం కానీ చేస్తారన్న అంచనాతో పోలీసులు పలు రైళ్లలో తనిఖీలు చేపట్టారు. వివిధ రైల్వే స్టేషన్లలో సీసీ ఫుటేజీలను జల్లెడ పట్టగా.. నిందితులు తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ వైపుకు వెళ్తున్నట్లు గుర్తించారు. దీంతో నాగపూర్‌కు వెళ్లిన పోలీసు బృందం అక్కడి రైల్వే అధికారుల సాయంతో రైలు కోసం కాపు కాశారు. నాగపూర్‌కు రైలు చేరుకోగానే అన్ని బోగీల్లో తనిఖీ చేయగా.. నిందితులు ముగ్గురూ పట్టుబడ్డారు. వారిని వీడియో కాల్ ద్వారా దుబాయిలో ఉన్న రోహిత్ కేడియా కుటుంబసభ్యులకు చూపించగా.. వారే తమ ఇంట్లో చోరీ చేసిన వారు అని నిర్ధారించారు. వారి వద్ద నుంచి 710 క్యారెట్ల వజ్రాభరణాలు, 1.4కేజీల బంగారు ఆభరణాలు, రూ.19.6లక్షల నగదు, 215 గ్రాముల వెండి వస్తువులతో పాటు 24దేశాలకు చెందిన కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు ప్రస్తుతం రూ.5కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు.

హత్యకేసులో నిందితుడిగా మనోజ్ ముఖియా..

రోహిత్ కేడియా నివాసంలో చోరీ ఘటనలో ప్రధాన నిందితుడిగా ఉన్న మనోజ్ ముఖియాతో పాటు మిగిలిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిని విచారించగా.. షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఏడాది కిందట దోమలగూడలో స్వర్ణలత (63) అనే వృద్ధురాలిని హత్య చేసి సుమారు కోటి రూపాయల సొత్తుతో ఉడాయించిన ఘటనలో మనోజ్ ముఖియా నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బీహార్‌కు చెందిన రాహుల్, మహేశ్ అనే వ్యక్తులతో కలిసి స్వర్ణలతను దారుణంగా చంపి పరారయినట్లు తేలింది. ఆ కేసులో మిగిలిన నిందితులు ఇంకా పరారీలోనే ఉండగా.. సొత్తు సైతం రికవరీ కాలేదు. సంపన్నులు, వ్యాపారుల ఇండ్లలో పని మనుషులుగా చేరి అవకాశం దొరికిన వెంటనే చోరీ చేయడంతో పాటు అవసరమైతే హత్య చేసేందుకు కూడా వీరు వెనుకాడరని పోలీసుల విచారణలో తేలింది. కాగా, రాకేష్ కేడియా ఇంట్లో గతంలో పనిచేసిన మనోజ్ ముఖియా ఏడాది క్రితం దోమలగూడ హత్య కేసు తర్వాత కనిపించకుండా పోయాడు. కేడియా ఇంట్లో పెళ్లి పనుల కోసం నమ్మకమైన వ్యక్తులను పిలిపించాలని చెప్పగా.. సుశీల్ ముఖియా 15రోజుల కిందటే మనోజ్ ముఖియాను పిలిపించాడని తేలింది. అదే ఇంట్లో పనిచేస్తున్న బసంతి అర్హీ అనే మహిళతో సుశీల్ ముఖియాకు అక్రమ సంబంధం ఉండటంతో ఆమె కూడా చోరీకి సహకరించిందని, ముగ్గురూ కలిసి సొత్తును పంచుకుని రెండు మూడేళ్లపాటు వేరే ప్రాంతంలో నివాసం ఉండాలని ప్రణాళిక వేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస్ రావు, అదనపు డీసీపీ జే.నర్సయ్య, సుల్తాన్ బజార్ ఏసీపీ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన కొండా సురేఖ

విచారణ 27కు వాయిదా

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ) : సినీ నటుడు అక్కినేని నాగార్జున, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరపున దాఖలైన వేర్వేరు పరువు నష్టం క్రిమినల్ కేసుల్లో ఎట్టకేలకు మంత్రి కొండా సురేఖ గురువారం కోర్టుకు హాజరయ్యారు. ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జీ శ్రీదేవి ఇటీవల జారీ చేసిన ఆదేశాల మేరకు రెండు కేసుల్లోనూ ఆమె ముద్దాయి కావడంతో తప్పనిసరిగా కోర్టుకు హాజరుకావాలనే నిబంధనలను పాటిస్తూ కోర్టుకు హాజరయ్యారు. గతేడాది గాంధీ జయంతి సందర్భంగా లంగర్ హౌజ్‌లోని బాపూ ఘాట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె చేసిన అనుచిత వ్యాఖ్యలపై వేర్వేరుగా పిటీషన్లను దాఖలు చేశారు. సాక్షుల వాంగ్మూలాల్ని, సాక్షాధారాల్ని కోర్టుకు సమర్పించిన తర్వాత వేర్వేరుగా రెండు కేసుల్ని నమోదు చేసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల కోర్టుకు హాజరుకాలేకపోయినట్టు ఆమె తరపున న్యాయవాది ఇప్పటివరకు గైర్హాజరు పిటీషన్లను కోర్టుకు దాఖలు చేశారు. తప్పనిసరి కోర్టుకు హాజరుకావాలని కోర్టు నిబంధన విధించడంతో ఆమె కోర్టుకు తప్పనిసరిగా హాజరుకావాల్సి వచ్చింది. కోర్టు ఎదుట హాజరైన పిదప విచారణను ఈనెల 27కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పలు టీవీ ఛానళ్లు, పత్రికలు ఆమె చేసిన వ్యాఖ్యల్ని ప్రసారం చేశాయని, నాగార్జున, కేటీఆర్‌లపై వారి పరువుకు భంగం కల్గించేవిధంగా తీవ్ర వ్యాఖ్యలు చేసినట్టు ఆమె చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియో,ఆడియోలను నిక్షిప్తం చేసిన పెన్‌డ్రైవ్‌ను, ప్రముఖ పత్రికల్లో ప్రచురితమైన క్లిప్పింగ్‌లను సాక్షాధారాలు కోర్టుకు సమర్పించారు. సాక్షుల, సాక్షాధారాలను పరిగణనలోకి తీసుకుని విచారణ చేపట్టనున్నది.

ఇసుక అక్రమ రవాణా.. 71 కేసులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 13(నమస్తే తెలంగాణ): ఇసుక అక్రమ రవాణాపై రాచకొండ పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో 107 మందిపై 71 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. బుధవారం నిర్వహించిన డ్రైవ్‌లో జోన్లవారీగా ఎల్బీనగర్ 26, మల్కాజిగిరి 23, యాదాద్రి భువనగిరి 10, మహేశ్వరంలో 12 కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఇసుక మాఫియాను అరికట్టేందుకు క్షేత్ర స్థాయిలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగా ఇలాగే ఆకస్మిక తనిఖీలు, స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగిస్తామన్నారు. ఇప్పటి వరకు రూ.58.72 లక్షల విలువైన 3762 టన్నుల ఇసుకను సీజ్ చేసినట్లు సీపీ వెల్లడించారు.

పోలీస్ కస్టడీలోకి మస్తాన్ సాయి

మణికొండ, ఫిబ్రవరి 13 : నార్సింగి పోలీస్ స్టేషన్ లో మస్తాన్ సాయిని విచారణ నిమిత్తం పోలీసులు రెండు రోజుల కస్టడీలోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కోకాపేట్ లోని తన నివాసంలో గురువారం లావణ్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మస్తాన్ సాయి కేసులో పోలీసుల విచారణతో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. మస్తాన్ సాయి విషయం కోర్టులో తేల్చుకుంటానని లావణ్య స్పష్టం చేశారు. తన వీడియోస్ ఇంకా గుర్తు తెలియని వ్యక్తులు వైరల్ చేస్తున్నారని, వాటి పైన చట్టపరంగా చూసుకుంటానని తెలిపారు. రాజ్ తరుణ్ కుటుంబానికి లావణ్య మీడియా సమక్షంలో క్షమాపణలు తెలిపారు. మరోసారి తను మీడియా ముందుకు రాను అని తెలిపారు. సెప్టెంబర్ లో డి ఐ తో కేసు విషయం మాట్లాడం జరిగిందని, కొందరూ తన అనుమతి లేకుండా వీడియోస్ వైరల్ చేస్తున్నారని ఆరోపించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★ శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

OLD AGE HOME

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

★ సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

PEST CONTROL

★ KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

MULTIPLE EARNINGS

★ Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

WATER PROOFING

★ శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

VEHICLE FOR SALE

★ M/s IndusInd Bank Ltd. Vehicle for Sale as is where condition through Open Auction Commercial Vehicle TS 05 UE 9090 Model 2019 TATA 4223. Ph: 9347587666. NT-327029

LEASE / RENT

★ 5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-326650

GOLD FINANCE

★ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్. NT-337308-All

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★ HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★ ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్... 6304274859. NT-326649

★ Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. NT-329085

★ ఘటకేసర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద ఉన్న ఔషాపూర్ వద్ద HMDA Plots గజం: 15,500/- రూ.లకే 80% లోన్‌తో కలవు. కొండమడుగులో HMDA Plots గజం: 11,999/- రూ.లకే. Ph: 9704695889. NT-330555

★ RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

WANTED

★ సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★ Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921. NT-329086

★ నేడే మెగా Job మేళా Kidsfly Mall 175 మంది సేల్స్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, HR డ్రైవర్స్, హెల్పర్స్, సెక్యూరిటీస్. 15K - 25K వసతి. 9849225991, 7396445991. NT-329209

★ Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

WANTED SECURITY GUARDS

★ అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. NT-327487

CHANGE OF NAME

★ I, KOLLURU MUNIVELU MUDALIAR, S/o. Munuswamy Mudaliyar, R/o. H.No. 1-82, Irakam, Tada, Nellore Dist-524 401, have Changed My Name from MUNIVEL KOLLURU to KOLLURU MUNIVELU MUDALIAR as per Aadhar Card, vide Affidavit Dt: 13-02-2025 sworn before Notary Pasupuleti Vedantham. NT-330563

★ I, KUSUMA SANDHADI, W/o. Mallela Rajender Reddy, R/o. H.No. 8-1-14, F.No. 307, Kandakatla Sai Nilayam, Padma Nagar Colony, Karmanghat, Ranga Reddy District-500 079, Telangana. Hereby Changed My Name from "MALLELA KUSUMA to KUSUMA SANDHADI". NT-327490

★ I, PATEL HANIBEN, R/o. Flat No. 301, Plot No. 7 and 7A, Sri Sai Harsha Heights, Road No. 1, Poojitha Enclave, Rajiv Gandhi Nagar, Bachupalle, Medchal-Malkajgiri Dist., T.S. I have Changed My Name from PATEL HANIBEN BHARATKUMAR to PATEL HANIBEN. NT-330563

LOST

★ Lost Passport: Passport No: P9705569, Name: Vadla Praveen, Date of Issue: 18/04/2017, Place of Issue: Hyderabad, Lost on: 27/12/2024. If found, please Contact: 8686545032. NT-43152

★ I, ARUKALA SRINIVAS GOUD, S/o. A.Pentaiah, H.No. 2-18, Bongloor Villege, Ibrahimpatnam Mandal, Ranga Reddy Dist., Telangana. I Lost My Original Sale Deed Documents No. 692/1994, Dt: 29/March/1994, while travelling from Adibatla to Bongloor. If any find, Call: 9963481007. NT-329042

★ I, RAMARAJU SRIKRISHNAVENI, W/o. Late Ramaraju Sarath Babu. Lost Original Sale Deed Document bearing No. 5797/2003, while travelling Near JNTU. If found by anyone, plz. Call on # 9618578247. NT-329042

★ I, PASHAM GOPINADH, S/o. Pasham Nageswara Rao, R/o. Flat No. 1201, 2/92, D-Block, Frontline Seven, Kokapet Vill., Narsingi, Gandipet Mndl., R.R. Dist-75. Lost My Original Passport No: U7387929, while shifting My House from Alkapur Township to Kokapet. If anyone found, pls. Cont: 9100365391. NT-327489

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు అనువైన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" జనరల్ పేజీలో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

- రెండు రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- కస్టడీకి నిందితుల తరలింపు

రమేశ్ భార్య లలిత

నిందితుడు నర్సింహ

మేడ్చల్, ఫిబ్రవరి 13: అనుమానాస్పదంగా మృతి చెందిన యువకుడి కేసును పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. డీసీపీ కోటిరెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేపట్టిన ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సత్యనారాయణ, ఎస్సై మన్మథ రావు భార్య ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్టు నిర్ధారించారు. సీసీ కెమెరాల ఫుటేజీలు, దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి, నిందితులను పట్టుకొని, పోలీసు కస్టడీకి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా చిన్నశంకరంపేట మండలం కొండాపూర్(ఎస్)గ్రామ పంచాయతీ పరిధిలోని గర్యతండాకు చెందిన నునావత్ రమేశ్(26), నునావత్ లలిత(28) దంపతులు పిల్లలతో కలిసి మేడ్చల్ పట్టణానికి వలస వచ్చి కిందిబస్తీలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. రమేశ్ కూలీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. ఎప్పుడు చూసినా లలిత ఫోన్లో మాట్లాడుతున్నట్టు గుర్తించిన రమేశ్ తరచూ భార్యతో గొడవ పడుతున్నాడు. దీంతో కుటుంబ పెద్దలు సర్దిచెప్పి కలిసి మెలిసి ఉండాలని చెప్పారు. అయినా లలితలో మార్పు రాలేదు. గొడవలు అలాగే కొనసాగాయి. ఈనెల 10న అద్దెకు ఉండే ఇంటి సమీపంలో కూల్చివేసిన ఇంటి ఖాళీ స్థలంలో భర్త రమేశ్ చనిపోయి ఉన్నట్టు లలిత బంధువులకు చెప్పింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి మెడకు టవలు ఉండటం, శరీరంపై గాయాలు ఉన్నట్టు గుర్తించారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రియుడితో కలిసి హత్య..

పోలీసులు దర్యాప్తులో లలిత తన వివాహేతర సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించి హత్యకు పథకం పన్నినట్టు గుర్తించారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం నీటూరు నర్సాపురం గ్రామానికి చెందిన రాళ్లపేట నర్సింహ(32) కిందిబస్తీలో నివాసం ఉంటున్నాడు. అతడి భార్య మూడేళ్ల కిందట మృతి చెందడంతో ఒంటిరిగా ఉంటున్నాడు. అతడితో లలితకు వివాహేతర సంబంధం ఏర్పడింది. అతడి ఇంట్లో తరుచుగా కలుస్తుండేవారు. ఎప్పుడు నర్సింహతో ఫోన్ మాట్లాడుతుండటంతో ఫోన్ బిజీగా ఉండేది. దీన్ని గుర్తించిన రమేశ్ లలితతో గొడవ పడేవాడు. దీంతో వివాహేతర సంబంధానికి అడ్డుగా మారిన భర్తను హత్య చేయాలని పథకం పన్నింది. ఈ విషయం ప్రియుడు నర్సింహ చెప్పగా.. అతడిని చంపేందుకు ఒప్పుకున్నాడు. ఈనెల 3వ తేదీన మద్యం తాగి ఇంటికి వచ్చిన రమేశ్ గాఢ నిద్రలోకి జారుకున్నాడు. ఇదే అదనుగా భావించిన లలిత ప్రియుడికి సమాచారం ఇచ్చింది. రాత్రి 10.30 గంటల సమయంలో లలిత ఇంటికి చేరుకొని మెడలో ఉన్న టవల్‌తో బిగించగా.. లలిత అతడి వృషణాలు నలిపివేసింది. దీంతో రమేశ్ మృతి చెందాడు. చనిపోయాడని నిర్ధారించుకున్నాక రమేశ్ మృతదేహాన్ని కిందిబస్తీలోనే ఖాళీ ప్రదేశంలో పడేసి తాగి మృతి చెందినట్టుగా నమ్మించేందుకు ప్రయత్నించారు. పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేయగా.. సీసీ ఫుటేజీ, తమకు అనుమానాల ఆధారంగా విచారణ జరిపారు. రమేశ్ మృతి కేసులో ఏ-1 భార్య లలిత, ఏ-2గా నర్సింహను గుర్తించారు. వారిద్దరికి పోలీసు కస్టడీకి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

హయత్‌నగర్, ఫిబ్రవరి 13: రోడ్డు ప్రమాదంలో ఓ బట్టల వ్యాపారి మృతి చెందిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. నాగారం, ఐపీడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన సత్తిపాటి శివాజీ(26) స్థానికంగా బట్టల వ్యాపారం చేస్తుంటాడు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. బుధవారం రాత్రి స్కూటీపై హయత్‌నగర్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వైపు వెళ్తుండగా మార్గమధ్యలో పెద్దఅంబర్‌పేట, ఫ్లై ఓవర్ వద్ద ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో శివాజీ తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108అంబులెన్స్‌లో వనస్థలిపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు శివాజీ అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి సోదరి సత్తిపాటి పూజ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చర్లపల్లి కేంద్ర కారాగారం వార్డెన్ కోటయ్య మృతి

చర్లపల్లి, ఫిబ్రవరి 13: హైదరాబాద్ చర్లపల్లి కేంద్ర కారాగారంలో కోటయ్య(31) అనే వార్డెన్ కాలేయం సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. గత ఆరేండ్లుగా చర్లపల్లి జైలులో విధులు నిర్వహిస్తున్న కోటయ్య నల్లగొండ జిల్లా కోదాడ ప్రాంతానికి చెందినవాడు. గత కొద్ది కాలంగా కాలేయం సమస్యతో బాధపడుతున్నాడు. గతంలో భువనగిరి సబ్ జైల్లో పనిచేశారు. గత మూడు నెలలుగా ఇబ్బంది పడుతూ ఉద్యోగానికి వస్తూ పోతున్నాడు.

పెండ్లి చేసుకుంటానని.. యువతిపై లైంగికదాడి..కే